## ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు
# కాంగ్రెస్‌ను గెలిపించండి : బాగం




సిపిఐ కార్యాలయంకు వెళ్లి మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం

2లో

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 07 | మే | 2024
పేజీలు 8

# అప్పుడు భద్రాద్రి.. ఇప్పుడు మానుకోట..!





- మారిన నియోజకవర్గ ముఖ చిత్రం
- కాంగ్రెస్ కోటలో కమ్యూనిస్టుల జెండా
- రాష్ట్ర విభజనతో తారుమారు

**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం నియోజకవర్గం ప్రసిద్ధి పుణ్య క్షేత్రంగానే కాకుండా విభిన్న గిరిజన జాతుల సమ్మిళిత నియోజకవర్గంగా పేరొందింది. కొండ రెడ్లు, కోయల తో పాటు బాగా వెనుకబడిన సంచార గిరిజన జాతులు ఎక్కువగా నివశించే ఈ నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి సువిశాల (హెలీకాప్టర్) నియోజకవర్గం ఉండేది. భద్రాచలం పార్లమెంట్ పరిధిలో అప్పట్లో ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, బూర్గంపాడు, విశాఖలోని చింతపల్లి, పాడేరు, తూ.గో జిల్లాలోని ఎల్లవరం, ప.గో జిల్లాలోని గోపాలపురం, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేవి. తొలిసారి 1952లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు

మిగతా 2లో..

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..



-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
-సిపిఐలో పలువురి చేరిక

**ప్రజాపక్షం/సుజాతనగర్:** పేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ లో సిపిఐ మండల ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుజాతనగర్ ఏఐటీయూసీ ట్రాలీ వర్కర్స్ యూనియన్ లోకి 40 మంది దేగల మడుగు గ్రామం నుండి 30 కుటుంబాలు వివిధ పార్టీల నుండి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎర్ర కండువాలు కప్పి స్వాగతం పలుకుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ రోజు రోజుకి కమ్యూనిస్టు

మిగతా 2లో..

## ఖమ్మం జిల్లా
# కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఖిల్లా



-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/బోనకల్:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఖిల్లా అని, మరో పార్టీ అభ్యర్థికి ఇక్కడ స్థానం లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో రెవెన్యూ, గృహ, పౌరసంబంధాల శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శి కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు కుసుమకుమార్, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లు భట్టీవిక్రమార్క మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో

మిగతా 2లో..

# హామీలను అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్



-నామను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
-మాజీ మంత్రి పువ్వాడ అజయ్

3లో



# ప్రాణం ఉన్నంత వరకు ప్రజలతోనే...

బిఆర్ఎస్ అభ్యర్థి నామ

సెంటర్ స్ప్రెడ్

# అప్పుడు భద్రాద్రి.. ఇప్పుడు మానుకోట..!

(మొదటిపేజీ తరువాయి)

బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన కె మోహన్ రావు గెలుపొందారు. ఆ తర్వాత 1957లో ఎంఎస్ మూర్తి, ,1962 ఎం మాచిరాజు విజయం సాధించారు. అప్పటి వరకు జనరల్ స్థానంగా ఉన్న భద్రాచలం పార్లమెంట్ స్థానం 1967లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఎస్టి నియోజకవర్గం రూపాంతరం చెందింది. 1967,1971,1977,1980లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాధాబాయి ఆనంద రావు నాలుగు సార్లు విజయం సాధించారు. అనంతరం అప్రతిహత విజయానికి 1984లో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) బ్రేకులు వేసింది. ఖమ్మం జిల్లా కూనవరం సమితి అధ్యక్షునిగా ఉన్న సోడే రామయ్యను 1984 ఎన్నికలో సిపిఐ బరిలోకి దింపి విజయం సాధించింది. అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న భద్రాచలం పార్లమెంట్‌లో కమ్యూనిస్టుల గెలుపు దక్షిణభారతదేశాన్ని ఆకర్షించింది అనడంలో సందేహం లేదు. 1989,1991 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కర్రెద్దుల కమలకుమారి గెలిచారు. ఆ తర్వాత 1996,1998 ఎన్నికల్లో సిపిఐ నుండి పోటి చేసిన సోడె రామయ్య వరుసగా రెండు సార్లు విజయం సాధించారు. 1999లో తొలిసారి భరిలోనికి దిగిన తెలుగుదేశం అభ్యర్థి దుంపా మేరి విజయకుమారి గెలిచారు. 2004 ఎన్నికల్లో వామపక్షాలు,కాంగ్రెస్ పొత్తులో భాగంగా సిపిఎం అభ్యర్థి డా.మిడియం బాబూరావు ఎన్నికయ్యారు. 1952 నుండి 2004 వరకు 14 సార్లు ఎన్నికలు జరగగా సిపిఐ నాలుగు, కాంగ్రెస్ 8 సార్లు, టిడిపి, సిపిఎంలు చెరో సారి విజయం సాధించాయి.

**భద్రాద్రి నుండి మానుకోటగా ...**

2009 ఎన్నికల నాటికి భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గం పునర్విభజనలో భాగంగా మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్‌గా ఏర్పాటైంది. ఇదిలా ఉండగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే ధేయ్యంగా సాగిన ఉధ్యమంలో ప్రధాన పాత్ర పోషించిన బిఆర్ఎస్ ఏర్పాటుతో ఇప్పుడు ఈ నియోజకవర్గం రాజకీయం తారుమారైంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి తొలిసారి జరిగిన ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి కుంజా శ్రీనివాసరావుపై కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం సాధించారు. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కథ ముగిసింది. ఇక 2014 ఎన్నికల వచ్చే నాటికి రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆధిపత్యం మొదలైంది. 2014,2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు విజయం సాధించింది. మొదటి సారి ప్రొ.అజ్మీరా సీతారాం నాయక్, రెండో సారి బానోత్ కవిత గెలిచారు. రాష్ట్ర విభజన పుణ్యమా అని రాజకీయం కూడా పూర్తిగా మారిపోయింది. దీంతో అప్పుడు అలా ఉన్న నియోజకవర్గం ఇప్పుడు ఇలా అయిపోయిందంటూ ఓటర్లు చర్చించుకుంటున్నారు.

**ప్రస్తుత ఎన్నికల్లో ...**

ఈనెల 13న మహబూబాబాద్ పార్లమెంట్‌కు జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ నుండి పోటీలో ఉన్న పోరిక బలరాం నాయక్ దీంతో మూడో సారి పోటీ చేస్తుండగా, ఇప్పటికి ఒక సారి గెలిచి కేంద్ర సహాయ మంత్రి పదవిని సైతం చేపట్టారు. బిఆర్ఎస్ అభ్యర్థి కవితి గత ఎన్నికల్లో విజయం సాధించారు. ప్రస్తుతం కూడా ఆమె పోటీలో ఉన్నారు. ఇప్పిటికే ఈ నియోజకవర్గంలో ఒక సారి గెలిచారు. బిజేపి నుండి పోటీలో ఉన్న అజ్మీరా సీతారాం నాయక్ స్వరాష్ట్రంలో మహబూబాబాద్ పార్లమెంట్‌కు బిఆర్ఎస్ నుండి మొదటి ఎంపి, గత ఎనన్నికల్లో ఆయనకు సీటు దక్కక పోవడంతో స్తబ్దుగా ఉన్న ఆయన ప్రస్తుతం బిజేపి నుండి పోటీ చేస్తున్నారు. ఈయన కూడా ఇప్పటికే ఒక సారి గెలిచారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..



(మొదటిపేజీ తరువాయి)

పార్టీ సిపిఐ కి ప్రజాదరణ పెరుగుతుందని, రాబోయే రోజుల్లో మరింతగా పార్టీ బలపడుతుందని తెలిపారు. బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలను నమ్మి ప్రజలు మోసపోయారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. కొంతమంది నాయకులు ఎన్నికల ముందు వచ్చి మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మవద్దని ప్రజా సేవ చేసే నాయకుడిని నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల కోసం పాటుపడే వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, సహాయ కార్యదర్శులు వేల్పుల భాస్కర్, పొదిల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు, ధర్మారావు, టౌన్ సెక్రటరీ చెరుకూరి రామారావు, ఎంపీటీసీ గణేష్, సిపిఐ మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, వీర్ల దుర్గాప్రసాద్, కుమారి కృష్ణ, మండే నాగేశ్వరరావు, బొడ్డు కేశవరావు, దండు నాగేశ్వరరావు, దండి నరసింహారావు, శీల పోగు సురేష్, గోపి, బాలు, లక్ష్మీ నారాయణ, కొమరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు

# కాంగ్రెస్‌ను గెలిపించండి : బాగం






ప్రజాపక్షం/ ఖమ్మం : సెక్యులరిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేసిందని మరోమారు గెలిస్తే మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంకు వెళ్లి ఆ పార్టీ నాయకులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలన ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించింది తప్ప దేశాన్ని అభివృద్ధి చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేళ్లునుముకుని తద్వారా చైతన్యవంతమైన తెలంగాణ సమాజాన్ని కలుషితం చేయాలని భావిస్తుందని హేమంతరావు ఆరోపించారు. పోరాటాలకు నెలవైన ఖమ్మంజిల్లాలో వామపక్షాల మద్ధతుతో కాంగ్రెస్ గెలుపు ఖరారైందని కానీ అత్యధిక మెజార్టీని ఇచ్చి కమ్యూనిస్టుల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐదేండ్లు అవగాహనతో పనిచేద్దాం : రామసహాయం**

కమ్యూనిస్టులతో నా స్నేహం ఐదేండ్లు కొనసాగుతుందని ఈ బంధాన్ని నిరంతరం కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి తోడ్పాడదామని పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. తాను స్థానికుడినని ఖమ్మంజిల్లా ప్రజల సమస్యలు తనకు తెలుసునని ఎంపిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిజెపి అభ్యర్థి అభివృద్ధి లేదంటున్నారని కానీ బిజెపి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. ఇక బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ఇక స్థానం లేదని ఆయన తెలిపారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, కాంగ్రెస్ నాయకులు స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఖిల్లా

(మొదటిపేజీ తరువాయి)





ఏనాడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య నువ్వా..నేనా? అన్నట్లు పోటీ ఉండేదని, కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటుకు నిలబడ్డారని తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని ఈ నేపథ్యంలో మరోక పార్టీకి ఇక్కడ స్థానం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ ఎస్ ఒక్క స్థానం కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. నేడు ఖమ్మం జిల్లాలో ఏం చూసుకొని టిఆర్ఎస్ అభ్యర్థి పోటిచేస్తున్నాడు, గెలిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కేంద్రంలో మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అడ్రసు గల్లంతయిందని, కారు గ్యారేజ్‌కు వెళ్లిందని, కారు స్టీరింగ్, టైర్లు ఒకొక్కరూ ఊడ తీసుకొని పోయారని ఎద్దేవా చేశారు. ఇక ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ గురించి ఆలోచించాల్సిన పనిలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్లు టిఆర్ ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారన్నారు. అదే ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి తేదినే ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. అంగన్వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్నభోజన ఏజెన్సీలు, హస్టళ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 69 లక్షల మంది రైతులకు గానూ, 65 లక్షల మంది రైతులకు రైతుబంధు అందజేశామన్నారు. ఇది ప్రజాప్రభుత్వమని ప్రతి పైసా వృధ్ధా కానివ్వకుండా రాష్ట్రంలోని ప్రజలకు పంచుతామన్నారు. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. పొంగులేటి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమి లేదని, కులాలు మతాలు వారిగా విభజించి వారి మధ్య చిచ్చు పెడుతూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ పరిపాలన చేస్తున్నారన్నారు. శ్రీరాముని రాజకీయాల్లోకి లాగి హిందూ మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకోవాలని, మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. మన నెత్తిపైన అక్షింతలు చల్లి మూడో సారి ప్రధానమంత్రి కావాలని మోడీ కలలు కంటున్నారని విమర్శించారు. బిజెపిని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మార్చే దుర్మార్గ చర్యకు పూనుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ప్రజల చిరకాల అకాంక్షను నెరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి కమిటి సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్‌లో ఆర్‌వో వాటర్ ప్లాంట్



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం పాత బస్టాండ్ నందు కొత్త ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఆర్టిసి రీజినల్ మేనేజర్ వెంకన్న సోమవారం ప్రారంభించారు. ప్రయాణికులకు సురక్షితమైన చల్లటి మంచినీటిని అందించేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవి కాలంలో ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదని ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని ప్రయాణికుల భద్రత, సౌకర్యం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) పవిత్ర, మెకానికల్ భవాని ప్రసాద్, డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట చెక్‌పోస్టు తనిఖీ



ప్రజాపక్షం/ ఖమ్మం : ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాల నియంత్రణకు పటిష్టచర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశించారు. సోమవారం సత్తుపల్లి మండలం బి గంగారం గ్రామంలో మేడిశెట్టివారి పాలెం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రకాల వాహనాలను తనిఖీ చేస్తున్నారు, చెక్‌పోస్టులో పట్టుకున్న నగదు, మద్యం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ పార్టీల వాహనాలను విధిగా తనిఖీ చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

# హామీలను అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్



**-నామను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**
**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేని స్థితిలో ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు ఆచరణ సాధ్యం కాదన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో ప్రచారం నిర్వహించిన అజయ్‌కుమార్ ఉపాధి హామీ పనుల కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతుబంధు రూ. 15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. డిసెంబరు తొమ్మిదిన రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారని కానీ రుణమాఫీ చేయలేదని అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి మోస పూరిత హామీలే తప్ప ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్న ఆలోచన లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు అవకాశం దక్కుతుందని అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రభుత్వాన్ని నిగ్గదీసే బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దినేని వెంకటరమణ, పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఐ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిజెపి మరోమారు గెలిస్తే రాజ్యాంగం ఉండదని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని ఆయన తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో చిరు వ్యాపారులను కలిసి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. స్థానికుడైన రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నింటికి మించి అత్యంత ప్రమాదకరంగా తయారైన బిజెపిని ఓడించాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు బిజెపి వలన నష్టం తప్ప లాభం లేదన్నారు. పేదలకు ఉపయోగపడే రిజర్వేషన్లను ఎత్తివేయడంతో పాటు రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా స్వేచ్ఛను హరించివేయాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, సిపిఐ నాయకులు జ్వాలా నర్సింహారావు, ఎస్‌కె రెహ్మాన్, శ్రీదేవి, లాలు, సాయి, దుర్గానాథ్, ఎండి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మళ్లీ మోసపోకండి

**ప్రచారంలో తాతా మధు, కందాళ**





**ప్రజాపక్షం/కూసుమంచి :** కాంగ్రెస్ వచ్చే కరువు తెచ్చే అని ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి తాత మధు అన్నారు కాంగ్రెస్ పార్టీని నమ్మి మళ్ళీ మోసపోవద్దని పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని మునిగేపల్లి, నేలపట్ల, కోక్య తండా, గట్టుసింగారం, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, జక్కేపల్లి, పాలేరు, నరసింహుల గూడెం, గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే వారు ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీని నిలదీస్తారని లేకుంటే నష్టపోతారని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చిన హామీలు ఏమీ లేవని మూడు నెలల్లోనే అమలు చేస్తాను అన్న హామీలు ముచ్చటగానే మిగిలిపోయాయి అని హామీలు అమలు కానందున కాంగ్రెస్ పార్టీ కి ఓటమి తథ్యం అని వారన్నారు. కనుక రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఎవరికి వారు వాస్తవాలు ఏమిటో అర్థం చేసుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, ఇంటూరి శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరన్న, మండల నాయకులు బాలకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఆలీ, గట్టు సింగారం, ఎంపీటీసీ తిరుపమ్మ, భారీ మల్సూరు, జాగర్లమూడి వెంకటేశ్వర్లు, బొమ్మగాని నాగేశ్వరరావు, ముక్క శ్రీనివాసరావు, రాయబారపు రమేష్, చంద్రారెడ్డి, కాసాని సైదులు, బజ్జూరి రామిరెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు, గోపి రాము, దాసరి వెంకన్న, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# పెరుగుతున్న వడదెబ్బ బాధితులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు రంగాలలో పనిచేస్తున్న కూలీలు కార్మికులు ఆసుపత్రి పాలయ్యారు. మిషన్ భగీరథ లో పనిచేస్తున్న ఇద్దరు వెల్డర్లు మరియు మరో కూలి సోమవారం నలుగురు వడదెబ్బ బాధితులు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నట్లు వైద్యాధికారి నవ్య కాంత్ తెలిపారు. పలు గ్రామాలలో పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, కూలీలు అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని వైద్యులు నవ్య కాంత్ తెలిపారు.

# పంట అవశేషాలు కాల్చకండి



**ప్రజాపక్షం/మధిర :** రైతులు పంట అవశేషాలు కాల్చటం వలన వాతావరణ కాలుష్యంతో పాటు భూసారం తగ్గి పంటలు సరిగా పండక నష్టం వాటిల్లితుందని వ్యవసాయశాఖ ఎఇఓలు తెలిపారు. సోమవారం మధిర మండల పరిధిలోని రొంపిమళ్ల, రాయపట్నం, సిరిపురం, మడుపల్లి, మాటూరు గ్రామాల్లో, మొక్కజొన్న, వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న, వరి కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియ దున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. మొక్కజొన్న వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అదేవిధంగా వాతావరణ కాలుష్యంతో పాటు నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాకుండా భూమిలో సారం తగ్గిపోవటం, వాయు కాలుష్యం పెరిగిపోవటం లాంటి నష్టాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు వంశీకృష్ణ, రవితేజ, సింధూర్, అమృత, శిరీష, నికిత, రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ తలారి సృజనకి అభినందనలు



**ప్రజాపక్షం/ మధిర :** సిద్దిపేట ఆర్‌విఎన్ మెడికల్ కళాశాల నందు వైద్య విద్య పూర్తి చేసి గ్రాడ్యూయేషన్ డే వేడుకల్లో డాక్టర్ పట్టా పొందిన డాక్టర్ తలారి సృజనకి టిఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.నాగుర్‌వలీ, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ వినోదరావు, ఈ.వీరయ్యలు అభినందనలు తెలిపారు. డాక్టర్ సృజన తల్లిదండ్రులు ప్రకాశ్‌రావు, నిర్మలలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తుండగా వీరి కుమారుడు తలారి మహర్షి డాక్టర్‌గా పట్టా పొందగా, కుమార్తె సృజన డాక్టర్ పట్టా పొందటం పట్ల వారికి శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిఎస్‌యూటీఎఫ్ నాయకులు ఉన్నారు.

# మట్టి మాఫియాను అరికట్టాలి

**ప్రజాపక్షం/ మధిర :** రైతుల పేరుతో ఇరిగేషన్ శాఖ నుండి పర్మిషన్లు తీసుకుని కమర్షియల్‌గా చెరువులో మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్న మట్టి మాఫియాను అరికట్టాలని సిపిఎం నాగవరప్పాడు గ్రామశాఖ కార్యదర్శి తోట కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర మండల పరిధిలోని మాటూరు, మాటూరుపేట, నాగవరప్పాడు గ్రామాల్లో మట్టి మాఫియా రైతుల పేరు చెప్పి ఇరిగేషన్ శాఖ నుండి అనుమతులు తీసుకుని ఇష్టారాజ్యంగా మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ దందా వెనుక అధికారులు, నాయకుల హస్తం ఉందని, రైతు పొలానికి మట్టి తోలుకోవాలన్నా కూడా ఈ మట్టిమాఫియా పర్మిషన్ తీసుకోవాల్సి వస్తుందని విమర్శించారు. అక్రమ మట్టి తోలకాలను అడ్డుకుంటున్న రైతులపై మట్టి మాఫియా దాడులు చేయటం సరైందని కాదని, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుని మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని కోరారు. అధికారులు రైతులకు అండగా నిలబడి చెరువు నుండి సారవంతమైన మట్టిని పొలాల్లోకి తోలుకునేందుకు సహకరించాలని డిమాండ్ చేశారు.

# సమస్యలను పరిష్కరించండి



**ప్రజాపక్షం/ బోనకల్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బోనకల్ మం డల పర్యటనలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కను కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందులో భాగం గా విద్యుత్ నూతనలైన్ల పునరుద్ధరణ, తాగునీటి సమస్యలు, పంచాయతీ పరిశుభ్రత, పశువులకు తాగునీటి సమస్య తదితర సమస్యలను వివరించారు. దీనికి స్పందించి డిప్యూటీ సిఎం భట్టి సంబంధిత అధికారులతోమాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వడదెబ్బతో సిపిఐ కార్యకర్త లక్ష్మయ్య మృతి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త గుండ్రా లక్ష్మయ్య(75) ఇంటి వద్దనే వడదెబ్బ తగిలి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు పల్లె నరసింహారవు, షేక్ షాహిన్, గుండ్రా భరత్, బొప్పి గాంధీ, జంగాల వెంకటస్వామి, గుండ్రా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 80 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం వెంగన్నపేట పంచాయతీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీవిల రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సమక్షంలో తల్లాడ బిఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎక్కిరాల సుదర్శన్‌రావు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి వెంట 30కుటుంబాలు బిఆర్‌ఎస్‌పార్టీకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా విజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు సుమారు 50కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా దయానంద్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించేలా పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, కటికి కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ.. తెల్దారుపల్లిలో ట్రాక్టర్ల ర్యాలీ



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకుడు తమ్మినేని నవీన్ ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్నికాంక్షిస్తూ ట్రాక్టర్ల ర్యాలీని ఆదివారం నిర్వహించారు. తొలుత ర్యాలీని తమ్మినేని నవీన్ ప్రారంభించి తానే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పురవీధుల్లో ప్రజలకు అభివాదం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి మే13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి, దివగంతనేత తమ్మినేని కృష్ణయ్య అభిమానులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సిపిఐ,సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఖమ్మంలోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి అధిక మెజార్టీని అందించాలని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో, ఏదులాపురం, ఆయశాఖల లోని ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ..రఘురాంరెడ్డికి ఏదులాపురం పంచాయతీ పరిధినుంచి అధిక మెజార్టీని అందించడం ద్వారా గ్రామ అభివృద్ధికి మంచి జరుగుతుందన్నారు. మనం ఇచ్చే గెలుపే రేపటి మన ప్రాంత అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నాడు. కావున ముమ్మరంగా ప్రచారం నిర్వహించి మే13కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసేలా ప్రజలను చైతన్యం చేయాలన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, ఎన్‌పి చారి, కళ్లెం శేషిరెడ్డి, వెంపటి వెంకన్న, వడ్లకుండ భుజంగరావు, జూశెట్టి విజయ, శ్రీనివాస్‌రెడ్డి, కొక్కు రాజు, వినోద్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ గెలుపుతోనే సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవాలంటే బిఆర్ ఎంపి అభ్యర్థి గెలవాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ అన్నారు. కవిత గెలుపును ఆకాంక్షిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలు కాపాడబడాలంటే పార్లమెంట్‌లో బిఆర్‌ఎస్ ఎంపిలు ఉండాలని, గడిచిన ఐదేళ్ల కాలంలో ఎంపి కవిత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రజా సమస్యలపై సకాలంలో స్పందించి పార్లమెంట్‌లో గొంతెత్తే నాయకులు ప్రస్తుతం తరుణంలో ఎంతో అవసరమని, కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజల ఓట్లు దండుకునేందుకు వస్తుంటారని, దానిని ఓటర్లు పసిగట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ ఇంచార్జ్‌లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక





**ప్రజాపక్షం/ మధిర :** డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో బిఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మధిర మున్సిపాల్టీ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి దంపతులు, బిఆర్‌ఎస్ పార్టీ మధిర మండల నాయకులు కరివేద సుధాకర్, మధిర మున్సిపాల్టీ 9, 10వ వార్డు కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతులు, కౌన్సిలర్లు ధరావత్ మాధవి, మేడికొండ కళ్యాణి, గద్దల మాధురి తదితరులు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం నిర్వహించిన రోడ్‌షోలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన వారు భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన మధిర మండల, పట్టణ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. బిఆర్‌ఎస్‌లోని జిల్లా ప్రజాప్రతినిధి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, సరైన గుర్తింపు ఇవ్వటం లేదని అసంతృప్తికి గురైన కొంతమంది బిఆర్‌ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.మధిర పట్టణంలో మొన్న జరిగిన బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి నామ రోడ్‌షోలో జిల్లా ప్రజాప్రతినిధిపై ఒక జిల్లా నాయకుడు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నిలదీయటం చర్చనీయాంశంగా మారింది. ఏదీఏమైనా త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మధిర రాజకీయాల్లో ఏ పరిణామాలు జరుగనున్నాయో వేచిచూడాల్సిందే.

## ఇవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈవీఎం యంత్రాల కమిషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఆయన సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్ లో చేపడుతున్న సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఈవియం యంత్రాల, వివిపాట్ల కమీషనింగ్ ప్రక్రియను, మాక్ పోల్‌ను పరిశీలించారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 294 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్ లు, వివి ప్యాట్ ల కమీషనింగ్ చేపడున్నట్లు పి వి గౌతమ్ తెలిపారు. బ్యాలెట్ యూనిట్ల పొందికలో జాగ్రత్తలు వహించాలన్నారు. సీలింగులు చేయాలన్నారు. అనంతరం సత్తుపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం, మండల సమాఖ్య, ఉపాధిహామీ భవనం లలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నిర్వహిస్తున్న రిజిస్టర్లు పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ చేపడుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించింది అడిగి తెలుసుకున్నారు. భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఏసీపీ ఏ. రఘు, కల్లూరు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు అధికారులు ఉన్నారు.

## వేసవి దుక్కులతో.. అధిక ప్రయోజనాలు..!





**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో వేసవి దుక్కులు రైతులు గత నెల రోజులుగా దున్నుతున్నారు. మండల పరిధిలోని ఆయకట్టు 44 వేలు ఎకరాలు 22 వేల మంది రైతులు పత్తి, మిర్చి, వరి, మినుము , కంది తదితర పలు రకాల పంటలు ప్రతి సంవత్సరం వ్యవసాయ వ్యవసాయ బోర్లు, చెరువులు, కుంటలు, సాగర్ ఆయకట్టులోసాగు చేస్తూ ఉంటారు. వేసవి దుక్కులు లోతు ఎక్కువగా దున్నటం వల్ల కలుపు, చీడపీడలు నివారించవచ్చని అధికారులు సూచిస్తున్నారు. భూమి పొరల్లో ఉండే కీటకాల గుడ్లు పంటలకు చీడపీడలు ఆశించడానికి కారణమయ్యే శిలీంద్రాలు నశిస్తాయి. మే, జూన్ నెలలలో కురిసే సాధారణ చిరుజల్లులు లోతుగా దుక్కులు దున్నడం వల్ల పడిన వాన చినుకులు నేరుగా భూములోకి ఇంకి పంటలు ఏపుగా పెరుగుతాయి. పంటల అవశేషాలు భూమిలో కలిసి కుళ్ళిపోయి సేంద్రియ ఎరువుగా మారి పంటలకు బలంగా మారి భూమి సారవంతంగా ఉంటుంది. కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో వరి, పత్తి, మిర్చి, కూరగాయలు ప్రధానంగా పండిస్తారు. వేసవి దుక్కులతో నేల చల్లబడిన తర్వాత విత్తనాలు విత్తితే ఆశించిన ఫలితాలు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మండలంలో చిన్న కోరుకొండి, వెన్నవల్లి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, పోచవరం, ముచ్చవరం, బత్తులపల్లి , పేరువంచ, చంద్రుపట్ల, రఘునాథగూడెం తదితర గ్రామాల రైతులు ఇప్పటికే దున్ని ఖరీఫ్ కు వేసవి దు క్కులు సిద్ధం చేస్తున్నారు. గత నెల రోజులుగా దుక్కులతో పాటు చెరువులలో సారవంతమైన నల్లమట్టి సేంద్రియ ఎరువులు తోలకాలను ట్రాక్టర్లతో తోలుకుంటున్నారు. వేసవి దుక్కులతో ఖరీఫ్ పంటలకు ఆశించిన ఫలితాలు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు ప్రజలతోనే...

### బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటానని ఖమ్మంలోక్‌సభ బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిగొండ మండల కేంద్రములో సోమవారం నిర్వహించిన రోడ్డుషోకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 25ఏండ్లుగా ప్రజా సేవే పరమావధిగా పని చేస్తున్నానని ఆయన వివరించారు. తన రాజకీయ జీవితంలో ప్రజలు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి సేవలందించిన చరిత్ర తనదని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు అండగా నిలిచే కేంద్ర తెచ్చి రైతు వ్యతిరేక చట్టాలపై పోరాటం చేసానని ఆయన తెలిపారు. ఆరుగ్యారెంటీల పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను ఎంపీ ఎన్నికల్లో హామీలపై నిలదీయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ముదిగొండ జెడ్పిటీసీ పసుపులేటి దుర్గా, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్‌యాదవ్, బంక మల్లయ్య, తోట ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థి నామను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

### -జెడ్‌పిటిసి సున్నం నాగమణి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** బిఆర్‌ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపిద్దామని జెడ్‌పిటిసి సున్నం నాగమణి అన్నారు. సోమవారం ములకలపల్లి మండల కేంద్రంలో క్రిష్ణమ్మ చెరువు, గన్నేరు చెరువుల ఉపాధి కూలీల దగ్గర ఖమ్మం పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుకే ఓటు వేయాలని విస్తృంతగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఓటక్లు అడగటానికి ప్రజల తగ్గరకు వస్తున్నారని, ఓట్లు అడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు ముందుగా ఇచ్చిన హామీలు రైతులకు రూ 2లక్షల రుణమాఫీ, రూ 1లక్ష116 కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం, కౌలు రైతులకు పెట్టుబడి సహాయంతో పాటు రైతు కూలీలకు ఆర్థిక సహాయం, రైతులకు రూ 500 బోనస్, రైతులకు పెట్టుబడి సహాయం ఎకరానికి రూ 15వేలు, ప్రతి మహిళలకు రూ 2,500, యువత నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రూ 4వేలు ఆసరా పెన్షన్ అని ఎన్నో అమలు గానీ హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, నాయకులకు నిలదీయాలన్నారు. ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కార్ గుర్తుకు ఓటు వేసి, నేరవేరని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బండి కొమరయ్య, ఎంపిటిసి శనగపాటి మోహరామణి, నాయకులు పుష్పాల హనుమంతరావు, ఐతం రాజు నాగేశ్వరరావు, సున్నం బాబురావు, మోట రవి, హుస్సేన్, బొర్ర శ్రీను, కొట్టే శేషు, నల్లబల్లి వెంకటేశ్వర్లు, కంభంపాటి సొందు, కంభంపాటి శ్రీహరి, సిద్దిల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం దగ్ధం

### మండల ఆఫీసర్ నిర్లక్ష్యం, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతా రాహిత్యం



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండల పంచాయతీ ఆఫీసర్ నిర్లక్ష్యం వల్లనే మండలంలో ఇప్పటివరకు మూడు చోట్ల అగ్ని ప్రమాదాలు జరిగి ప్రభుత్వ, రైతుల యొక్క ఆస్తి నష్టం జరిగిందని మండలంలోని ప్రజల నుండి తీవ్రమైన విమర్శ వినిపిస్తోంది కారణాలను పరిశీలిస్తే ఇటీవల కాలంలో గైగోలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉడతల గూడెం సమీపంలో రైతులు నిలువ వేసుకున్న పశువుల గడ్డివాములు పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే కాలిపోయి, రైతులు పశువుల మేతను కోల్పోవడం వల్ల అక్కడ స్థానికంగా రైతుల నిలదీయడంతో వారికి పంచాయతీ కార్యదర్శి బాధ్యతతో నష్టపరిహారము చెల్లించిన వైనం తెలిసిందే. అది మరువకముందే మండలంలోని ధర్మ తండా పంచాయతీ పరిధిలో నర్సరీ లో మొక్కలు కాలిపోవడం దానికి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శి కి 1000 రూపాయలు జరిమానా విధించిన విషయము మరవకముందే మళ్లీ మండలంలోని గొరిలపాడు తండా పంచాయతీలో పల్లె ప్రకృతి వనము పూర్తిగా దగ్ధమైపోయిన పరిస్థితి కనిపిస్తుంది. వీటన్నిటికీ గల కారణాలను పరిశీలిస్తే కూసుమంచి మండలంలో పంచాయతీ ఆఫీసర్ కార్యదర్శులకు సక్రమమైన పని పద్ధతులను దిశా నిర్దేశించకపోవడం ఇంకా వేసవి కాలము సమీపించే ముందే గ్రామాల్లో అగ్ని ప్రమాదాల పట్ల పంచాయతీ సిబ్బంది కి బాధ్యతలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచనలు అందించకపోవడం వల్లనే పలువురు గొరిల పాడు తండా, ధర్మా తండా, గైగొల్లపల్లి కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే వేసవికాలంలో మండుతున్న ఎండల సమయంలో సక్రమమైన విధులు నిర్వహించకపోవడం వలన అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ప్రజల ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యపు విధులు నిర్వహించిన కార్యదర్శులకు ఎటువంటి పనిష్మెంట్లు ఇచ్చిన దాఖలు కూడా లేవని జనం చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకు గడిచిన కొన్ని సంవత్సరాలలో కూడా పంచాయతీ కార్యదర్శుల పరిధిలో అగ్ని ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేనే లేవు ఇదే మొదటిసారి కావడం వారి యొక్క పని పద్ధతులే అంచనా వేయవచ్చు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గొరిలపాడు తండా పంచాయతీలో సుమారు నాలుగు సంవత్సరాల వయసు కలిగిన పల్లె ప్రకృతి వనము చెట్లు వందల కొద్ది కాలిపోవడం చూస్తుంటే ఎవరికైనా ఆశ్చర్యము కలగక అధికారులను నిలదీయక మానరు ఇంత పెద్ద అగ్ని ప్రమాదం ముందుగా పంచాయతీ సిబ్బంది అప్రమత్తత కాకపోవడం వల్లనే జరిగిందనేది స్థానిక గ్రామ ప్రజలు అంటున్నారు. లక్షలాది రూపాయలు హెచ్చించి మొక్కలు పెంచాలని మొక్కలను కాపాడాలని ప్రభుత్వం పని చేస్తుంటే అధికారులు మాత్రం వాటిని వదిలేసి పనిచేస్తున్నట్లుగానే అగ్ని ప్రమాదాలు రుజువు చేస్తున్నాయని ప్రజలు అంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల పని పద్ధతుల్లో మండల పంచాయతీ ఆఫీసర్ దిశనిర్దేశం లేకపోవడం వల్లనే ఇదంతా జరిగిందనేది మరొక కోణంలో జనం చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా జిల్లా పంచాయతీ ఆఫీసర్లు జిల్లా స్థాయి అధికారులు కూసుమంచి మండలంలో పంచాయతీ సిబ్బంది లో సక్రమమైన పని పద్ధతుల్లో పెట్టకపోతే మరిన్ని అగ్ని ప్రమాదాలు మరింత ప్రభుత్వ సంపదకు నష్టం జరిగే ప్రమాదం ఉంది అని జనము అంటున్నారు. పంచాయతీ అధికారి వివరణ మండలంలో జరిగిన అగ్ని ప్రమాదాలపై కూసుమంచి మండల పంచాయతీ ఆఫీసర్ను వివరణ కోసం తన మొబైల్ కు అనేక మార్లు ఫోన్ చేసినా స్పందించలేదు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బస్సు



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** రాష్ట్రీయ రహదారిపై ఆగి ఉన్న లారీని బస్ ఢీకొన్న సంఘటనలో క్లీనర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం ఉదయం మండల పరిధిలోని తాళ్లమడ గ్రామం దగ్గర జరిగింది. ఖమ్మం డిపోకు చెందిన రాజధాని ఎక్స్‌ప్రెస్ విశాఖపట్టణం వెళుతుంది. రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే సత్తుపల్లి సీఐ కిరణ్ సిబ్బందితో వచ్చి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని, ట్రాఫిక్ ను నియంత్రించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక మసీద్ రోడ్‌లో ఈనెల 13వ తేదీన జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు కరపత్రాలు, గ్యారెంటీ కార్డులు పంచుతూ, గోడలకు స్టిక్కర్లు అంటించుకుంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, వారాల వేణుగోపాల్, గుంటక శేషిరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు చంద్రరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు మలేరియా రక్తపూతల సేకరణ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మోరంపల్లి బంజర్ పిహెచ్‌సి పరిధిలోని దేవయ్య గుంపు, సింగారం గ్రామాలలో అసిమ్ప్టోటిక్ సర్వే మాస్ బ్లడ్ స్మెర్ సేకరణ, సముహిక రక్తపూతల సేకరణ కార్యక్రమం వైద్యురాలు ఎం లక్ష్మీ సాహితి సమక్షంలో హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్‌ఎంలు, ఆశాల ద్వారా మొత్తం 9 గ్రామాలలో రక్తపూతల సేకరణ చేశారు. దీని ద్వారా వెంటనే రక్తపూతలను పరీక్షించడం, ఆర్‌డిటి పరీక్షలు చేయడం ఏవరికైనా వ్యాధి లక్షణాలు లేదా నిర్ధారణ అయినట్లయితే అక్కడే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా సర్వే చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంవో గోంది వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌విఎ బి జీతు, హెచ్‌ఈవో బి రవి, హెచ్‌ఎస్‌బివివి రమణమూర్తి పాల్గొన్నారు.

## యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం



**ప్రజాపక్షం/భద్రాచలం :** యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మగిరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితుల్లో తినేందుకు కూడా తిండలేక అనేక మంది వృద్ధులు ఉన్నారని చెప్పారు. తినేందుకు తిండి లేని వృద్ధులు, అనాథలు, వికాలంగులను గుర్తించి వారికి భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. సేవ గుణం ఉన్న వారు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్, వినోద్, సత్యనారాయణ, చిట్టిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం విజయనగరం గ్రామం నందు తులసి శ్రీనివాస్ (దానియెల్ ) వెంకటరమణ (మగ్దలేనిమరియా) దంపతుల కుమారుడు సిద్దార్థ (తిమోతి ) శోభారాణి (ఎస్తేరురాణి) ల వివాహ రిషేప్షన్ వేడుకలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవల ఫలితమే నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణ



**-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని**
**-సిపిఐలో చేరిన 17వ వార్డు కౌన్సిలర్, పలువురు మాజీ కౌన్సిలర్లు**



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లిః** కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ గుమ్మడి కళ్యాణి, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పురుషోత్తం, శ్రీసత్య,నాగేశ్వరరావు, పికె కృష్ణ, సీతక్క తదితర ముఖ్యులతో పాటు వివిధ పార్టీల నుంచి 170 కుటుంబాలు సోమవారం కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిషేక్ సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఎన్నికలతో నిమిత్తం లేకుండా అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉండేది సిపిఐ ఒక్కటేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్షకు పైగా మెజారిటీ అందించే దిశగా ప్రణాళికలు రూపొందించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, పిడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు రామకొండారెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జెడ్‌పిటిసి క్యాంప్ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి జన్మదిన వేడుకలను లక్ష్మీపురం, నాగినేనిప్రోలురెడ్డిపాలెం, నకిరిపేటతో పాటు పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కామిరెడ్డి రామకొండారెడ్డికి యువకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోతిరెడ్డి గోవింద్‌రెడ్డి, బిజ్జం శ్రీకాంత్‌రెడ్డి, కాటుకురి వెంకన్న, పాలెం దివాకర్‌రెడ్డి, యారం పున్నారెడ్డి, పాలెం ప్రకాష్‌రెడ్డి, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, పేరం సంజీవరెడ్డి, చగర్లమూడి జగదీష్, ఉమ్మలరెడ్డి బాలశేఖర్‌రెడ్డి, దుగ్గ రాజశేఖర్‌రెడ్డి, మడకం రాజా, సోము నీరజ్‌రెడ్డి, బిజ్జం అంజిరెడ్డి, కాటిరెడ్డి సంతోష్‌రెడ్డి, దారం శ్రీనివాసరెడ్డి, యారం వెంకట్‌రెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, యక్కంటి నరేష్‌రెడ్డి, లోకిరెడ్డి సంతోష్‌రెడ్డి, ముల్లంగి మహేష్‌రెడ్డి, దారం అనిల్‌రెడ్డి, శ్రీనుయాదవ్, కటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆనందరావును పరామర్శించిన భట్టి



**ప్రజాపక్షం/బోనకల్‌ః** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తండ్రి యంగల సామేలు అదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రివర్యులు మల్లు భట్టీ విక్రమార్క కలకోట గ్రామంలోని ఆనందరావు స్వగృహానికి వెళ్లి సామేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆనందరావును పరామర్శించిన వారిలో టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రాంకోటేశ్వరరావు, యంగల అమరయ్య తదితరులున్నారు.

# అసత్య ప్రచారాన్ని నమ్మకండి

**-నాపై కుట్రతోనే ఫేక్ ఆడియోల సృష్టి**
**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల వేళ నా వ్యతిరేకులు కొందరు అసత్య ప్రచారానికి పూనుకున్నారని జిల్లా ప్రజలు దీనిని నమ్మ వద్దని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. గత శాసన సభ ఎన్నికల సందర్భంలోను డిప్, ఫేక్ ఆడియోలు తయారు చేసి గందరగోళానికి గురి చేశారన్నారు. ఈ డిప్, ఫేక్ ఆడియోలు ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తున్నారని సమాజంలో పరువు, ప్రతిష్ట కలిగిన వ్యక్తులను బదనాం చేసేందుకు ఇటువంటి వాటిని సృష్టిస్తున్నారని ఈ దుష్ప్రచారం వెనక ఎవరు ఉన్నారో వారిపై న్యాయ పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. ఇటువంటి డిప్, ఫేక్ ఆడియోలపై ప్రజలకు మీడియా సైతం అవగాహన కల్పించాలని కానీ కొందరు దురుద్దేశ పూర్వకంగా ప్రచారం చేస్తున్నారని అజయ్‌కుమార్ తెలిపారు. కృత్రిమ మేధను ఉపయోగించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది భవిష్యత్తులో వ్యక్తిత్వ హననానికి దారి తీయడంతో పాటు మరిన్ని సమస్యలకు దారితీస్తుందన్నారు. నేను జనంలోకి వచ్చినప్పుడల్లా నాపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. గతంలో కొన్ని కథనాలను సృష్టించి రాజకీయంగా దెబ్బతీయాలని ప్రయత్నించారని అది సాధ్యం కాక ఇప్పుడు మరో ఫేక్ ఆడియోను తయారు చేశారని ఆయన తెలిపారు. తనను అగౌరవపరిచేవిధంగా ఉన్న ఫేక్ ఆడియోను ప్రచారం చేసిన వారిపై రూ. 10 కోట్లు పరువు నష్టం దావా వేసినట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. సోమవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో చేపట్టిన ఈవిఎం యంత్రాలు, వివి ప్యాడ్ల కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన 184 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వివి ప్యాడ్ల కమీషనింగ్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బ్యాలెట్ యూనిట్ల పొందికలో జాగ్రత్తలు వహించాలని, సంబంధిత సీలింగులు చేయాలని ఆయన అన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ చేపడుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించింది అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, జిల్లాఅదనపు కలెక్టర్ వేణుగోపాల్, తహశీల్దార్ కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నామను గెలిపించండి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** బిఆర్ఎస్ ఖమ్మం ఎంపి అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు వగ్గెల పూజ కోరారు. సోమవారం నామా విజయాన్ని కాంక్షిస్తూ పేరాయిగూడెం, అల్లిగూడెం చెరువు ద్ద కరువు పని కూలీలను కలిసి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రైతులకు ఇంతవరకు రుణమాఫీ చేయలేదన్నారు. బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపి అభ్యర్థి నామా నాగేశ్వరరావు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిట్టూరి ఫణీంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/సుజాతనగర్‌ః** ఎర్రని ఎండల సైతం లెక్కచేయకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సుజాతనగర్ పాత్రికేయులు సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో చలించి సుజాతనగర్ ప్రింట్ మీడియా పాత్రికేయులు సుజాతనగర్ మండలంలోని చిన్న లోరి కుంట చెరువు వద్ద పనులు చేస్తున్న 200 మంది కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. తమ కష్టాన్ని చూసి చలించి తమవంతుగా సహాయం చేస్తున్న పాత్రికేయులను పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. తమకు కష్టానికి తగ్గ వేతనం అందేలా చూడాలని కూలీలు తమ సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ రిపోర్టర్ చిట్లూరి కిషోర్, ప్రజాపక్షం రిపోర్టర్ మేకల వెంకటేష్, వార్త ప్రభ రిపోర్టర్ మేర మహేష్, జనం సాక్షి దొంతుల భరత్, సూర్య, వెలుగు, కొండపల్లి కనక, మౌలాలి, తెలంగాణ వాణి, చల్లగుండ్ల నరేష్, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎస్కే అజ్మత్ పాషా, జే 9 న్యూస్ ఉబ్బనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ నాయక్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/దమ్మపేటః** ఖమ్మం, వైరాలో వృత్తిరీత్యా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న బాదావత్ శంకర్ నాయక్ కుటుంబాన్ని సోమవారం దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి జ్యూడిషియల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు, రాయల నాగేశ్వరరావు తదితరులు పరామర్శించారు. శంకర్ నాయక్ మాతృమూర్తి బాదావత్ సక్కు గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా వారి స్వగృహం డోర్నకల్‌కు వెళ్ళి సక్కు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిజెపి, బిఆర్ఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు..

- చింతకాని రోడ్‌షోలో మంత్రి పొంగులేటి
- దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం : డిప్యూటీ సిఎం భట్టి





**ప్రజాపక్షం/ చింతకాని :** పదేళ్లుగా దేశాన్ని పాలించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమి లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం చింతకానిలో రాష్ట్రఉప ముఖ్య మంత్రి భట్టివిక్రమార్క కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతూ మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి అన్ని నిర్వీర్యం చేశారని, ఈ సారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు.

**మాది పేదల ప్రభుత్వం : డిప్యూటీ సిఎం భట్టి**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికి తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయని చెప్పారు. బిజెపి దేశ సంపదను దోచుకుంటుందని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతిఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. ఒకప్పుడు జొన్నచెలతో బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన గరికపాడు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఐలూరు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దాసాపురం వేల్పుల జయరాజు, మాజీ వైస్ సర్పంచ్ గూడూరు రామశేషిరెడ్డి, గరికపాడు మాజీ సర్పంచ్ ఏలిషా, దాచాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ముక్కర వెంకటకృష్ణారెడ్డి సుమారు 200 కుటుంబాలు కాంగ్రేస్ పార్టీలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో చేరారు. వారికి ఖమ్మం జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. సోనియాగాంధి ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడడం జరుగుతుందని అన్నారు. కాంగ్రేస్ అభ్యర్ధిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ సమన్వయ కర్త బొర్రారాజశేఖర్, రాంపూడి రోశయ్య, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, శేఖర్‌గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, పొదిలి హరినాథ్, పల్లపు కొండలు, పమ్మి అశోక్, మట్టూరి కృష్ణారావు, శీలం వెంకటరామిరెడ్డి, గుగులోతు రాము, కట్ల నాగరాజు, చింతనిప్పు మాధవరావు, శీలం నాగిరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు తిరుమలరావు, గరికపాడు సొసైటీ డైరెక్టర్ గోసు రాధాకృష్ణ, వేల్పుల భరత్, వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ బస్సు యాత్రకు పెరుగుతున్న జనాదరణ

- చూసి మతిభ్రమించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మణుగూరు జెడ్పీటిసి పోశం నరసింహారావు



**ప్రజాపక్షం/మణుగూరు:** మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బస్సు యాత్రలో పాల్గొంటున్న జనాన్ని చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మణుగూరు జెడ్పీటిసి పోశం నరసింహారావు అన్నారు. సోమవారం మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామం మరియు తొగ్గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ ఐదు నెలలకే రేవంత్ రెడ్డికి ప్రజల నుండి తిరుగుబాటు ప్రారంభమైందని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని పథకాలు సరైన టైంలో ప్రజలకు చేరేవని, కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ, ఉన్న పథకాలను కూడా సరైన టైమ్ లో ఇవ్వకుండా పెన్షన్లు ఒక నెల రెండు నెలలు తప్పించి ఇస్తున్నారని ప్రజలు చెప్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల పైగా పోలీస్, ఏఎన్ఎం, జిఎన్ఎం, ఫారెస్ట్, సింగరేణి, టీచర్స్ ఉద్యోగ నియామకాలు చేపట్టింది నిజంకాదా అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన 26 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చింది నిజం కాదా అన్నారు. పినపాక నియోజకవర్గం లోని 16800 పోడు భూముల సాగుదారులకు 56000 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి వాటికి రైతుబంధు, రైతు బీమా నిజం కాదా అని ప్రశ్నించారు. నిర్మల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో నిండు సభలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు పథకాలు అమలవుతున్నాయని ప్రతి మహిళకు 2500 ఎకౌంట్లో పడుతున్నాయని అబద్దాలు చెప్పింది నిజం కాదా అన్నారు. ఇన్ని మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈనెల 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో తోగ్గుడెం, కూనవరం మాజీ సర్పంచ్ బొగ్గం రజిత, ఏనిక ప్రసాద్, జగడి జ్యోతి, మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాషా, మాజీ ఎంపీటీసీలు వల్లభనేని రమణ, మేకల రవి, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి రామిరెడ్డి, రామసహాయం వెంకటరెడ్డి, మండల నాయకులు మడి వీరన్నబాబు, ఉడతనేని రవి, జగిడి ప్రసాద్, ఆడబాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో ప్రచారం నిర్వహించిన రఘురాంరెడ్డి



**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఖమ్మంలో వామ పక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మం కోర్టులో న్యాయవాదులను, సిబ్బందిని కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఖమ్మంజిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పలువురు సీనియర్ న్యాయవాదులు ఉన్నారు.

# రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పోలంపల్లి తండాలో జర్పల ధోనినాయక్ ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ యువ నాయకులు, అజ్మీర సంపత్‌కుమార్, భూక్యా దామ, గణేష్, వాంకుడోత్ స్వామి, వాంకుడోతు గణేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో 50 కుటుంబాల చేరిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య ఆద్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షం లో కాంగ్రెస్ లో చేరారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ దండా నరసింహారావు, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ వీరెల్లి నాగరాజులతో పాటు పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు...పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మైశా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకు మిత్రపక్షాల ప్రచారం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం తెలంగాణ జన సమితి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రధాన మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని, చేతి గుర్తుపై ఓటు వేసి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్, సిపిఐ నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి, ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, బోయినపల్లి సురేష్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కాంగ్రేస్, సిపిఐ నాయకులు, 14వ నెంబర్ సత్తి, జానిపాషా, గురుమూర్తి, గుత్తుల శ్రీనివాస్, పార్టీ మోహన్‌రెడ్డి, రంగారావు, పి.సత్యరాజు, మోహన్, వాలి, లక్ష్మీ, షైనాజ్, సారంగ పాణి, గోబ్రియా నాయక్, దిలీప్, గౌస్ హరినాథ్, శంకర్, నగేష్, నాగరాజు, గొర్రె బాబురావు, శివాలు, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల కేంద్రమైన దమ్మపేటకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ప్రెస్ క్లబ్ చైర్మన్ సి. కె. నాగార్జున, సుజాత దేవి దంపతుల కుమార్తె వరలక్ష్మి దేవి కోటేశ్వరరావు వివాహం గత కొద్దిరోజుల క్రితం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీనియర్ సికేను వధూవరులు ఏం చేస్తున్నారని అడిగి వివరాలు సేకరించారు. అదే విధంగా భవిష్యత్తులో మరి ఎంతో ఉన్నత స్థాయిని అధిరోహరించాలని ఆశీర్వదించి అక్షింతలు వేసి దీవించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, పోతినేని శ్రీరామ వెంకటరావు, చిన్నశెట్టి యుగంధర్ రావు, గంగాధర్ రావు, వలి భాష తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారి నుంచి రూ.1.72 లక్షలు పట్టివేత

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృత తనీఖీలు చేపట్టారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సమీపంలో సోమవారం స్పెషల్ స్క్వాడ్ అధికారులు తనీఖీలు నిర్వహించారు. మండలం లోని చెన్నారం కు చెందిన ఓ వ్యాపారి రూ.1.72 లక్షలతో బైక్ పై నేలకొండపల్లి వస్తున్నారు. ఈ నేపథ్యంలో తనీఖీలలో గుర్తించారు. వాటిని సీజ్ చేసి నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు.

# ఓటు వేసేందుకు నిరాసక్తత

## పట్టణాలు, నగరాల్లో మరి అధికం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఓటు ఓ ఆయుధం. ఈ సమాజ నిర్మాణానికి అవసరమైన పాలనను అందించేందుకు ఇది దోహదం చేస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో మన పాలకులను మనమే ఎన్నుకునే క్రమంలో ఉద్భవించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో ఒక రకంగా విఫలం అవుతున్నాం. ఓటు హక్కును వినియోగించుకోవడంలో అక్షరాస్యులే ముఖ్యంగా పట్టణాలలో, నగరాలలో నివసించే వారు వెనకబడిపోతున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. హైదరాబాద్ లాంటి మహా నగరాలలో 40 శాతానికి మించి ఓటింగ్ జరగడం లేదు. అధిక సంఖ్యాకులు ఓటింగ్‌లో పాల్గొనకపోవడం ద్వారా ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజాభిప్రాయం లేకుండానే పాలకుల ఎన్నిక జరిగిపోతుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యావంతులు పోలింగ్ రోజును సెలవు దినంగా భావించి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు తప్ప ఓటింగ్‌లో పాల్గొని దేశ పాలకులను ఎన్నుకోవడంలో మనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్న ఆలోచన వారిలో రావడం లేదు. తెలంగాణలో మూడింట ఒక వంతు ఓటర్లు కలిగిన హైదరాబాద్ మహా నగరంలో పోలింగ్ శాతం పెరిగేందుకు ఎటువంటి చర్యలు చేపట్టినా పలితం ఉండడం లేదు. ఇటీవల కాలంలో ఓ స్వచ్ఛంద సంస్థ తీసుకు వచ్చిన ప్రతిపాదన సహేతుకంగా ఉందన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న వారందరికీ ఓటు వేసినట్లుగా వేలిపై ఇంకు గుర్తు ఉంటేనే సెలవు దినంగా పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాలన్న ప్రతిపాదన అమలైతే ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు నగరాలు, పట్టణాలు, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న వారికి సైతం ఇదే నిబంధనను అమలు చేయాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజకీయ పార్టీలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం ఓటరు స్లిప్పులు పంచి పోలింగ్ బూత్‌ల వివరాలు తెలియజేయడంతో పాటు ఓటు వేయాల్సిన కర్తవ్యాన్ని బోధిస్తున్న నిరక్షరాస్యులు రాజకీయ పార్టీల, అధికారుల విజ్ఞప్తులకు స్పందిస్తున్నారు తప్ప అక్షరాస్యులు మాత్రం ఓ మాకు తెలియదా ఓటు వేయకపోతే ఏమి కాదులే అన్న ఒక భావనలో ఉన్నారు. ఇది అత్యంత దురదృష్టకరం. ప్రభుత్వానికి ఓటు హక్కు కల్పించడం అనే బాధ్యతతో పాటు పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాసన సభ ఎన్నికల్లో ప్రజల్లో ఒక భావన ఏర్పడింది. బిఆర్ఎస్‌ను ఓడించాలని కొందరు తిరిగి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోందరు ప్రయత్నించిన నేపథ్యంలో ఓటింగ్ శాతం పెరిగింది. కానీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలోనే ఒకరమైన స్తబ్దత నెలకొన్నది. ప్రచారంతో పాటు ఓటర్లలో సైతం ఓటు ఎందుకు వేయాలి అనే ఒక భావన ప్రబలుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చైతన్యవంతులు, విద్యావంతులు, ఈ సమాజం పట్ల అవగాహన కలిగిన వారు, మార్పును కోరుకునే వారు ఓటింగ్‌కు దూరంగా ఉంటే ఈ దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. గద్దెనెక్కిన వారు ఇష్టానుసారంగా పాలన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉంది. ఓటు వేయకపోవడం అంటే అవినీతిపరులను రాజ్యాంగ పట్ల అవగాహన లేని వారిని అప్రజాస్వామిక శక్తులను, కార్పొరేట్ శక్తులను పరోక్షంగా బలపర్చినట్లే. అందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో పాటు చైతన్యవంతంగా ఆలోచించి సరైన అభ్యర్థులను ఎన్నుకోవాల్సినటువంటి బాధ్యత ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరిపై ఉంది. పోలింగ్ రోజును సెలవు రోజుగా భావించకుండా పోలింగ్‌లో పాల్గొంటే భవిష్యత్తు భారత పాలకుల ఎన్నికలో పాలు పంచుకున్నవారవుతారు.

# మతోన్మాద, ఫాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించండి

**ప్రజాపక్షం/మణుగూరు:** ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక హక్కులను కాలరాస్తున్న మతోన్మాద, ఫాసిస్ట్ బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ బిజెపి ప్రభుత్వం, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, ఈ దేశ సంపదను మొత్తం అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశంలో మత అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి, అక్రమ



కేసులు బనాయించి, జైల్లో నిర్బంధిస్తూ, ప్రజాస్వామిక హక్కులను కాలరాసి నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాజ్యాంగాన్నే మారుస్తామని బహటంగానే ప్రకటిస్తున్నారు అని అన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం మతోన్మాద, ఫాసిస్టు, బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఫాసిస్ట్ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించండి

**ప్రజాపక్షం/కారేపల్లి:** బడా కార్పొరేట్ వర్గాలు ఆదాని అంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాల్లోకి తీసుకుపోవడానికి మూఢనమ్మకాలను, మనువాద చాందస భావాలను నూరిపోస్తున్నారని, భారత రాజ్యాంగనాన మార్చి వేయడానికి కుట్రలు జరుగుతున్నాయని మతోన్మాద జినోసైడ్ నుండి లౌకిక విలువలను కాపాడుకోవడానికి 18వ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి సింగరేణి మండలం గ్రామంలో మూడు గ్రామాలస్థాయి జనరల్ వాడీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ వందల వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైందని, అంటరాని వారు ముస్లింలలో, క్రిస్టియన్‌లలో చేరారని, నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకుందని ఆయన విమర్శించారు. మైనార్టీలకు పౌరసత్వం లేదంటున్నారని, గుజరాద్, అహ్మదాబాద్, మణిపూర్‌లలో మైనార్టీలను ఊచకోత కోశారని, వారసత్వాన్ని నిరూపించుకోవాలని, లేనియెడల అస్సాంలో జైళ్ళను కట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్ట్ సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ , కుల వ్యవస్థను పోషిస్తున్నారని, శ్రమ జీవుల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలపై సిబిఐ, ఈడి, ఐటిలను ఉపయోగించి అణిచి వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అస్సాం ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్ అశోక్ చౌహాన్, సిఎం రమేష్‌లపై అవినీతి ఆరోపణలు వస్తే బిజెపిలో చేర్చుకున్నారని, వారు వెంటనే సుద్దులు అయిపోయారని, విలువల గురించి మాట్లాడడం హాస్యస్ప



దంగా ఉందని ఆయన విమర్శించారు. ఉపా కేసులు అమాయక ప్రజలపై మోపుతున్నారని ఆయన అన్నారు. బిజెపి ఫాసిస్ట్ పార్టీ వంద సంవత్సరాల నుండి స్కూల్ శాఖలో నిర్వహిస్తుందని, రామరాజ్యం తెస్తానని హింసా కాండను తెస్తుందని అన్నారు. ఇండియాలో ఆధునిక ఫాసిజం అమలవుతుందని, దేశంలో నరమేధాన్ని అమలు చేస్తున్నారని, జస్టిస్ లోయను అమిత్‌షా నాయకత్వంలో హత్య ఏశారని, కనీస పార్లమెంటరీ బూర్జువా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో కార్మికులు, కర్షకులు పేదలు మతోన్మాద ఫాసిస్ట్, కార్పొరేటు కంపెనీల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించడానికి ఇండియా కూటమికి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సి, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్‌వి. రాకేష్, మండల నాయకులు బిక్కసారి భాస్కర్, సురపాక అనసూయ, గుమ్మడి సరోజిని, రంగ్య లఘుపతి, కనకరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో వెంకటేష్ ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సినీ హీరో వెంకటేష్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తరుపున మంగళవారం ప్రచారంలో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు ఖమ్మం మయూరి సెంటర్, పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు రోడ్డు షోతో పాటు కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. అనంతరం రాత్రి 8 గంటలకు కొత్తగూడెంలో ఆత్మీయ సమ్మేళనంలో సినీ హీరో వెంకటేష్ పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

## ఇంటింటికీ బిఆర్ఎస్



**ప్రజాపక్షం/భద్రాచలం :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు ఖాసీం ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక కొత్తకాలనీ, అశోక్‌నగర్, భూపతిరావు కాలనీల్లో బూత్ కమిటీలు ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించారు. గడిచిన పదేళ్లుగా స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో నీటి కొరత ఏర్పడి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారని, పంటలు ఎండిపోయి పొలాలు బీళ్లుగా మారుతున్నాయని యద్దేవా చేశారు. ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు చాలా మంది వస్తుంటారని, ఇప్పటికే రాష్ట్రంలో పరిస్థితులను ఒక్కొక్కటికి అర్థం అవుతున్నాయని, దీనిని ప్రజలు గమనించి పనిచేసే వారిని, అభివృద్ధి చేసే వారిని గెలుపించుకోవడం ద్వారా భావి తరాలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 15 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్వాసిత గ్రామానికి మంచినీరు నిలిపిన సింగరేణి

**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అత్యుత్సాహం తో మణుగూరు మున్సిపాలిటీలోని శాంతినగర్ గ్రామానికి మంచినీటి సరఫరాను 5 రోజుల నుండి నిలిపివేశారు. వందల ఎకరాల భూమినీ కోల్పోయిన నిర్వాసితులకు మంచినీటి సరఫరా చేయలేని దుస్థితిలో మణుగూరు సింగరేణి సంస్థ ఉన్నది. సింగరేణి సంస్థ చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సకల సౌకర్యాలు కల్పించాల్సిన సంస్థ కనీసం నిత్యావసరమైన మంచినీటి కూడా సరఫరా చేయలేకపోవడం పై అధికారులు ఎంత నిర్లక్ష్యం గా ఉన్నారో అర్థం అవుతుంది. సింగరేణిలోని సివిల్ డిపార్ట్మెంట్ కి చెందిన కింది స్థాయి సిబ్బంది ఇష్టారీతిన ప్రవర్తించడం పై శాంతినగర్ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు సింగరేణి పట్టించుకోక, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో మున్సిపాలిటీలోని శాంతినగర్ లో కనీస వసతులు లేక అభివృద్ధికి నోచుకోలేక పోయిన గ్రామంగా నిలిచిపోయింది. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు స్పందించి మంచినీటి సరఫరా ని కొనసాగించాలని గ్రామస్థులు కోరుచున్నారు. లేనియెడల సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని, మున్సిపాలిటి కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## ఉత్సాహంగా తాండ్ర వినోద్‌రావు రోడ్డు షో

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాల్వంచలోని మెయిర్ రోడ్డు దమ్మపేట కూడలి నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కెటిపిఎస్ నుండి శాస్త్రి రోడ్డు వైపు సాగుతున్న బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు రోడ్డు షో కి బిజెపి శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఖమ్మంను మనమే అభివృద్ధి చేసుకుందామన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలాన్ని ఏం అభివృద్ధి చేశారన్నారు. ఇప్పుడు కెటిపిఎస్ వెలవెలపోతుందన్నారు. నూతన ఇండస్ట్రీ కూడా రాలేదన్నారు. విద్యా, వైద్యం వంటి కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కూసుమంచి శివాలయ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి శివాలయం అభివృద్ధికి తాను పాటుపడతానని కాకతీయ రాజుల 22వ వారసులు కమల్ చందు పంచిదేవ్ కాకతీయ అన్నారు. సోమవారం కూసుమంచి శివాలయాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకతీయ రాజులు ఈ ప్రాం తాన్ని పరిపాలించి ఈ నేలను ముద్దాడారని అందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని తెలిపారు. శివాలయం సందర్శన సందర్భంగా మీ వారసులు ఈ గోపురాన్ని నిర్మించారు ప్రస్తుతం ఇంత శిధిలావస్థలో ఉన్నదని స్థానిక అర్చకులు తెలపగా తాను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి సత్వరమే అభివృద్ధి పనులకు పాటుపడతానని మీడియాతో చెప్పారు. భారతదేశము ఎంతో ముందుకు పోతుందని అదేవిధంగా తన మిత్రుడు అయినటువంటి బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు, విజయానికి కృషి చేయాలని వినోద రావు, ఎంతో సౌమ్యుడని తన చిన్నతనం నుండే భక్తి భావంతో పెరిగాడని దేశం పట్ల ఎంతో భక్తితో ఉన్నాడని రాజకీయంగా ప్రజలన్నా తనకు ఎంతో ఇష్టంగా ప్రేమిస్తాడని రాబోయే ఎన్నికల్లో అతను విజయానికి అందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. బస్తరు జిల్లా మహారాజుగా ఉన్న తాను బిజెపి పార్టీ తరపున భారతదేశంలో ఐదు రాష్ట్రాలకు స్టార్ క్యాంపెనిగా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి తోపాటు బీజేపీ యువ మోర్చా దళిత గిరిజన యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.